విద్యార్థులు లక్ష్యంతో విద్యనభ్యసించాలి

మిరుదొడ్డి: అల్వాల-చెప్యాల గురుకులంలో విద్యార్థులతో భోజనం చేస్తున్న కలెక్టర్ మనుచౌదరి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

- కలెక్టర్ మనూచౌదరి

మిరుదొడ్డి, డిసెంబర్ 14: విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని పట్టుదలతో విద్యనభ్యసిస్తే గమ్యం చేరాలని సిద్దిపేట కలెక్టర్ మనుచౌదరి అన్నారు. శనివారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి మిరుదొడ్డి మండలంలోని అల్వాల-చెప్యాల గ్రామాల శివారుల్లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా నూతన మెనూను ప్రారంభించి వంటగదితో పాటు వసతి గదులను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ప్రోత్సాహకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని తల్లిదండ్రులు కన్నకలలను సాకారం చేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ.. కాయా కష్టం చేసి మిమ్మల్ని చదివిస్తున్న తల్లిదండ్రుల కష్టాలను చూసి విద్యార్థులు ఇష్టంతో విద్యను అభ్యసించి ఉన్న శిఖరాల్లో నిలువాలన్నారు. గురుకులంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌కు విన్నవించారు. కార్యక్రమంలో మిరుదొడ్డి తహసీల్దార్ హరికిషన్ కుమార్, ఎంపీడీవో గంగుల గణేశ్ రెడ్డి, ఎంఈవో ప్రవీణ్‌బాబు పాల్గొన్నారు.

గురుకులాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

సిద్దిపేట: మెనూ బుక్‌ను ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

సిద్దిపేట, డిసెంబర్ 14: సిద్దిపేట రూరల్ మండలం చింతమడకలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల విద్యాలయాన్ని అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ శనివారం సందర్శించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గురుకుల విద్యాలయాలు, సంక్షేమ హాస్టల్లో డైట్ ఇంప్లిమెంటేషన్/కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యాలయంలో పరిసరాలు, తరగతి గదులు, డార్మెంటరీ, కిచెన్, డైనింగ్ హాల్‌ను సందర్శించి పరిశుభ్రత పాటించాలని సిబ్బందికి సూచించారు. కొత్త మెనూ చార్ట్‌ను ప్రారంభించి విద్యార్థులకు భోజనం వడ్డించడంతో పాటు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

గురుకులంలో కనీస సౌకర్యాలు కరువు

గురుకులంలో సమస్యలతో విద్యార్థులు బాధపడుతున్నట్లు చెబుతున్న ఓ విద్యార్థి తల్లి

రాయపోల్, డిసెంబర్ 14: దౌల్తాబాద్ మండలంలోని లింగరాజుపల్లి ఎంజేపీ గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేవని, మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నాయని, డైనింగ్ హాల్స్, భవనాలు సరిగా లేక చలికి విద్యార్థులు అవస్థలు పడుతున్నారని ఓ విద్యార్థి తల్లి వేదన వ్యక్తం చేసింది. ప్రభుత్వం, అధికారులు సమన్వయంతో ముందుకు సాగి విద్యార్థులకు మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించినప్పుడే విద్యార్థులకు సరైన విద్య అందుతుందన్నారు. ఇదే పాఠశాలలో తన కుమారుడు చదువుతున్నాడని, సౌకర్యాలు సరిగ్గా లేవని నిత్యం ఆవేదన వ్యక్తం చేసేవాడని ఆమె పేర్కొంది. ప్రభుత్వం గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేసింది.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

మిరుదొడ్డిలో బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మిరుదొడ్డి, డిసెంబర్ 14: మిరుదొడ్డి టౌన్‌కు చెందిన బాధితులకు బీఆర్ఎస్ నాయకులు శనివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. గజబీంకార్ దస్తగిరికి రూ.4500, పసులకాడి అనితకు రూ.13,500, గుడ్డొల్ల చంద్రయ్యకు రూ.8500, దోమల లక్ష్మికి రూ.18 వేలు, పుల్లూరి పోషవ్వకు రూ.18 వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బాల్‌రాజు, నాయకులు సత్యనారాయణ, బైరయ్య, దుర్గారెడ్డి, లింగం, రాజు పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులకు సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న మహేశ్

ఐనాపూర్‌లో...

కొమురవెల్లి, డిసెంబర్ 14: మండలంలోని ఐనాపూర్‌కు చెందిన కర్రోళ్ల యాదగిరి అనారోగ్యంతో బాధపడుతూ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. శనివారం ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.13,500. సీఎంఆర్ఎఫ్ ఫండ్ చెక్కును బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏర్పుల మహేశ్ బాధిత కుటుంబసభ్యులకు అందజేశాడు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

రేపు క్రాస్ కంట్రీ ఎంపికలు

సిద్దిపేట కమాన్, డిసెంబర్ 14: సిద్దిపేటలో సోమవారం ఉదయం 6 గంటలకు అండర్ 16,18, 20, ఓపెన్ విభాగాల్లో 2, 4, 6, 10 కిలోమీటర్ల పరుగుపందెం పోటీలు బాలబాలికలు, స్త్రీ, పురుషులను వేర్వేరుగా ఎంపిక చేయనున్నారు. ఆసక్తి కలిగినవారు పుట్టిన ధ్రువపత్రం తీసుకొని రావాలని సిద్దిపేట అథ్లెటిక్స్ సంఘం అధ్యక్షుడు పరమేశ్వర్, ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి గౌడ్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 22న నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. వివరాలకు 85019 77079, 96660 20322 నంబర్లలో సంప్రదించాలన్నారు.

యువకులు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడాలి

లక్ష్మీనగర్‌లో 2కే రన్ అనంతరం వ్యాయామం చేస్తున్న యువకులు

మిరుదొడ్డి, డిసెంబర్ 14: కుటుంబాలు పచ్చగా ఉంటూ, ఆర్థికంగా ఎదగాలంటే గ్రామాల్లోని యువకులు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడాలని సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, యాంటీ డ్రగ్స్ రన్ ఫర్ వ్యవస్థాపక చైర్మన్ తోట కమలాకర్‌రెడ్డి అన్నారు. ఈనెల 13 నుంచి 23 వరకు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న యాంటీ డ్రగ్స్ రన్ ఫర్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని లక్ష్మీనగర్‌లో 2కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రాణాంతకమైన గంజాయి, డ్రగ్స్‌ను వాడకుండా నిత్యం ఉదయం సమయాల్లో రన్నింగ్, వ్యాయామం చేస్తూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని యువకులకు సూచించారు. కార్యక్రమంలో అంజిరెడ్డి, రాజేశం, మల్లేశం, బారాజు, బాల్‌నర్సయ్య, శివకుమార్, సత్యనారాయణ, కనుకరెడ్డి, లింగం, కుమార్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

రాజీతో 896 కేసులు పరిష్కారం

గజ్వేల్: కక్షిదారులతో మాట్లాడుతున్న జడ్జి ప్రియాంక

సిద్దిపేట టౌన్: న్యాయమూర్తి ఎదుట ఏకమైన జంట

గజ్వేల్, డిసెంబర్ 14: కక్షిదారుల మధ్య రాజీ కుదర్చడంతో జాతీయ లోక్ అదాలత్‌లో 896 కేసులు పరిష్కారం అయ్యాయని మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రియాంక తెలిపారు. శనివారం నిర్వహించి జాతీయ లోక్ అదాలత్‌లో క్రిమినల్, బ్యాంకు కేసులు కలుపుకొని 896 కేసును పరిష్కరించామని చెప్పారు. జడ్జి మాట్లాడుతూ.. రాజీయే రాజమార్గమని, చిన్న చిన్న సమస్యలతో కక్షలు పెంచుకుంటున్నారని, ఇలాంటి కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవడం ఉత్తమ మార్గమన్నారు. చిన్నపాటి కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్‌లు ఎంతో ఉపయోగకరం గా ఉంటాయన్నారు. కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శంకర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పండరి, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యుడు నర్సింహులు, మండల లీగల్ సర్వీస్ సిబ్బంది నర్సింహాచారి, కోర్టు సిబ్బంది కనకయ్య, నరేశ్, జ్యోతేంద్రనాథ్ పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌కు మంచి స్పందన

సిద్దిపేట టౌన్, డిసెంబర్ 14 : జాతీయ లోక్ అదాలత్‌కు కక్షిదారుల నుంచి మంచి స్పందన వచ్చిందని సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయిరమాదేవి అన్నారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. కక్షిదారులు లోక్ అదాలత్‌కు భారీగా తరలివచ్చారు. లోక్ అదాలత్‌లో 5,480 క్రిమినల్ కేసులు, 27 సివిల్, 36 బ్యాంక్ కేసులను పరిష్కరించారు. 10 మోటారు ప్రమాద కేసులను పరిష్కరించి రూ.కోటి 9లక్షల 95వేల పరిహారాన్ని బాధితులకు అందజేశారు. కొంతకాలంగా దూరంగా ఉంటున్న జంట న్యాయమూర్తి సాయిరమాదేవి సమక్షంలో ఏకమయ్యారు. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ.. లోక్ అదాలత్‌లో సత్వర న్యాయం జరగడంతో పాటు కక్షిదారులకు సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. కార్యక్రమంలో జడ్జిలు స్వాతిరెడ్డి, మిలింద్ కాంబ్లే, చందన, శ్రావణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

649 కేసులు పరిష్కారం

దుబ్బాక, డిసెంబర్14: దుబ్బాక జూనియర్ సివిల్ కం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో 649 కేసులు పరిష్కరించినట్లు న్యాయమూర్తి వేముగంటి తరణి తెలిపారు. ఇందులో 42 క్రిమినల్ కేసులు, 239 డ్రంక్ అండ్ డ్రైవ్, 337 పెట్టి కేసులు, దుబ్బాక ఎస్‌బీఐలో లోన్ తీసుకున్న వారికి వన్ టైం సెటిల్మెంట్ 31 కేసులను పరిష్కరించామని చెప్పారు.

కేసులు సత్వర పరిష్కారం

హుస్నాబాద్, డిసెంబర్ 14: లోక్ అదాలత్ ద్వారా కేసులు సత్వర పరిష్కారమవుతాయని హుస్నాబాద్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి కృష్ణ తేజ్ అన్నారు. హుస్నాబాద్‌లోని మున్సిఫ్ కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ ప్రారంభ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. చిన్న చిన్న కేసులు లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని కక్షిదారులకు సూచించారు. అనంతరం జరిగిన కేసుల విచారణలో మొత్తం 585 కేసులు పరిష్కారం అయినట్లు తెలిపారు. ఇందులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పరిధిలో 203 కేసులు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలో 382 కేసులు పరిష్కారం అయినట్లు వారు పేర్కొన్నారు. వివిధ కేసులకు సంబంధించి రూ.11,49,730లను రికవరీ, జరిమానాల ద్వారా వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ కోర్టులో కేసులను విచారిస్తున్న జడ్జి కృష్ణతేజ్

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న రాజేందర్‌రెడ్డి

కొమురవెల్లి, డిసెంబర్ 14: మండలంలోని తపాస్‌పల్లికి చెందిన బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మల్కాని శ్రీకాంత్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించడంతో పాటు మృతుడి కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ మాజీ మండలాధ్యక్షుడు కనకరాజు, రమేశ్, ములుగు బాబు, కంకణాల కృష్ణయ్య, పుట్ట సాయిలు, మల్లయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న తహసీల్దార్ రహీం, అధికారులు

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్ 14: హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని మద్దూరు తహసీల్దార్ ఏజీ రహీం అన్నారు. శనివారం మద్దూరు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్‌లో ప్రభుత్వం రూపొందించిన డైట్ ప్లాన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా సుమారు ఎనిమిదేండ్ల తర్వాత ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచినట్లు తెలిపారు. విద్యార్థులకు అందించే భోజనం విషయంలో నిర్వాహకులు రాజీపడకూడదన్నారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో ఎంఈవో వరదరాజు, ఎంపీవో వీరరాజు, హాస్టల్ వార్డెన్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

మిరుదొడ్డి, డిసెంబర్ 14: మిరుదొడ్డి టౌన్‌లో శనివారం క్రికెట్ ప్రీమియర్ టోర్నమెంట్‌ను శనివారం కలెక్టర్ మనుచౌదరి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట అంజిరెడ్డి, నాయకులు మొగుళ్ల ఐలయ్య, సూకురి లింగం, ధర్మారం కుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

పీపుల్స్ కాన్ఫరెన్స్‌ను విజయవంతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న సూర్యకిరణ్

సిద్దిపేట టౌన్, డిసెంబర్ 14: గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సిద్దిపేట విపంచి కళానిలయంలో నిర్వహించనున్న పీపుల్స్ కాన్ఫరెన్స్‌ను విజయవంతం చేయాలని ఫౌండేషన్ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి సూర్యకిరణ్ అన్నారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గద్దరన్న సాహిత్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లనున్నామని.. ప్రజలే గద్దరన్న వారసులన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు, ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ హాజరవుతారని తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సత్తయ్య, లక్ష్మణ్, పాపయ్య, శంకర్, శ్రీహరియాదవ్, భీమాసేన పాల్గొన్నారు.

మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

మెనూను ప్రారంభిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్

గజ్వేల్, డిసెంబర్ 14: వసతి గృహాల్లోని విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్ అన్నారు. శనివారం బాలికల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలన్నారు. పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో వార్డెన్ లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

దుబ్బాక, డిసెంబర్ 14: ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన దుబ్బాక పట్టణ శివారులో శనివారం తెల్లవారుజామున జరిగింది. దుబ్బాక ఎస్సై గంగరాజు కథనం ప్రకారం... దౌల్తాబాద్ మండలం గొడుగుపల్లికి చెందిన ఎనగందుల తిరుపతి(53) బతుకుదెరువు కోసం 20 ఏండ్ల కిందట దుబ్బాక పట్టణానికి వలస వచ్చి కుంటుబీకులతో కలిసి ఇక్కడే ఉంటున్నారు. కొంతకాలం కిందట అప్పులు చేసి ఇల్లు కొన్నాడు. కోడిగుడ్ల వ్యాపారం కోసం ఎల్కట్రికల్ ఆటో కొనుగోలు చేశాడు. వ్యాపారం సరిగా కొనసాగకపోవడంతో పాటు చేసిన అప్పులు పెరిగిపోవడంతో మానసికంగా కలత చెందాడు. ఈ విషయాన్ని శుక్రవారం రాత్రి కుటుంబీకులతో చెప్పి ఆవేదన వ్యక్తం చేశాడు. బయటకు వెళ్లివస్తానని చెప్పి ఇంటికి తిరిగి రాలేదు. శనివారం వేకువజామున దుబ్బాక-మల్లాయిపల్లి రోడ్డు పక్కనున్న వేప చెట్టుకు ఉరి వేసుకుని ఉన్న మృతదేహాన్ని చూసిన రైతులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహం తిరుపతిగా గుర్తించి, కుటుంబీకులకు సమాచారం ఇచ్చారు. మృతుడి భార్య శివలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై గంగరాజు తెలిపారు.

మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

సిద్దిపేట టౌన్, డిసెంబర్ 14: మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యతని ప్రజాహిత మానవ హక్కుల పరిరక్షణ కమిటీ అనుబంధ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు ఆలెం వెంకటేశ్వర్లు అన్నారు. సిద్దిపేట ప్రజాహిత మానవ హక్కుల పరిరక్షణ జిల్లా కార్యాలయంలో శనివారం మానవ హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం అందిరికీ సమాన హక్కులు కల్పించిందన్నారు. మానవ హక్కుల ఉల్లంఘన పరిపాటిగా మారిందని, హక్కులు ఉల్లంఘించి తప్పు చేసిన అధికారులను ప్రశ్నించాలన్నారు. అన్యాయం జరిగిన బాధితులకు అండగా ఉండి న్యాయం జరిగేలా పోరాటం చేస్తామన్నారు. అంతకు ముందు జిల్లా నూతన కమిటీని ప్రకటించారు. ప్రజాహిత మానవ హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా చైర్మన్‌గా శ్రీనివాస్, వైస్ చైర్మన్‌గా హరిదాస్, జాయింట్ సెక్రటరీగా హరిప్రసాద్, కోశాధికారిగా రామచంద్రం, సెక్రటరీలుగా పరశురాములు, శ్రీనివాస్‌గౌడ్, జిల్లా మహిళా విభాగం చైర్మన్‌గా రజని, వైస్ చైర్మన్‌గా ప్రసన్నను ఎన్నుకున్నారు.

'మల్లన్న' కల్యాణోత్సవానికి బందోబస్తు

- హుస్నాబాద్ ఏసీపీ సతీశ్

మల్లన్న ఆలయ ఏఈవో శ్రీనివాస్‌కు సూచనలు చేస్తున్న ఏసీపీ సతీశ్

చేర్యాల, డిసెంబర్ 14 : ఈనెల 29న నిర్వహించే కొమురవెల్లి మల్లికార్జున స్వామి కల్యాణోత్సవానికి భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు హుస్నాబాద్ ఏసీసీ సతీశ్ తెలిపారు. శనివారం మల్లన్న క్షేత్రంలో ఏసీపీ సతీశ్, చేర్యాల సీఐ శ్రీను, కొమురవెల్లి ఎస్ఐ రాజు, మల్లన్న ఆలయ ఏఈవో శ్రీనివాస్, సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్వామి వారి కల్యాణోత్సం నిర్వహించే తోటబావి శాశ్వత కల్యాణ వేదిక ప్రదేశంతోపాటు పార్కింగ్ ఏర్పాటు చేసే స్థలాలు, వీఐపీ పార్కింగ్, భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు ఏర్పాటు చేస్తున్న క్యూలైన్లు తదితర వాటిని పరిశీలించారు. పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన బందోబస్తుపై సీఐ శ్రీనుతోపాటు ఎస్ఐ రాజుకు పలు సూచనలు చేశారు. మల్లన్న ఆలయ ఆధ్వర్యంలో తీసుకోవాల్సిన జాగ్రతలు, భక్తులకు కల్పించాల్సిన వసతులపై అధికారులకు సూచనలు చేశారు. వారితో పాటు నాయకులు మహాదేవుని శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం

- హుస్నాబాద్ ఏసీపీ వాసాల సతీశ్

సతీశ్‌కు పూలమొక్క అందజేస్తున్న చేర్యాల సీఐ శ్రీను, మద్దూరు ఎస్సై మహబూబ్

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్ 14: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదపడుతాయని హుస్నాబాద్ ఏసీపీ వాసాల సతీశ్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం మద్దూరు పోలీస్ స్టేషన్‌ను ఏసీపీ సందర్శించి, రికార్డులను పరిశీలించి, పెండింగ్ కేసుల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఏసీపీ సతీశ్ మాట్లాడుతూ.. గ్రామాల్లో జరుగుతున్న చోరీలను అరికట్టేందుకు పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రధానంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించేందుకు వ్యాపార, వాణిజ్య వర్గాలు ముందుకు రావాలన్నారు. పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది కొరత ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. త్వరలోనే పూర్తిస్థాయిలో పోలీస్ సిబ్బంది నియమించనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో జరిగే నేరాలపై పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పోలీస్ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని,పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అంతకుముందు ఏసీపీకి చేర్యాల సీఐ శ్రీను, మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్ పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై సౌజన్య, ఏఎస్సై విజయ్‌కుమార్, కానిస్టేబుళ్లు తదితరులు ఉన్నారు.

పేకాట స్థావరంపై దాడి

కొమురవెల్లి, డిసెంబర్ 14: పేకాట స్థావరంపై కొమురవెల్లి పోలీసులు దాడి చేశారు. రూ.13,090 నగదు స్వాధీనం చేసుకొని ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. కొమురవెల్లి నుంచి చేర్యాలకు వెళ్లే రోడ్డు పక్కన ఉన్న రేకుల షెడ్డులో కొంతమంది పేకాట ఆడుతున్నారనే సమాచారంతో కొమురవెల్లి ఎస్సై రాజు సిబ్బందితో కలిసి స్థావరంపై దాడి చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

జాతీయ స్థాయి పోటీలకు సాయికిరణ్ ఎంపిక

గజ్వేల్, డిసెంబర్ 14: జాతీయ స్థాయి నెట్‌బాల్ పోటీలకు ప్రజ్ఞాపూర్ బాలుర పాఠశాల విద్యార్థి సాయికిరణ్ ఎంపికైనట్లు ఎంఈవో కృష్ణ తెలిపారు. ఈనెల 6, 7, 8 తేదీల్లో కరీంనగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి నెట్‌బాల్ బాలుర జూనియర్ విభాగంలో ప్రజ్ఞాపూర్ పాఠశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సాయికిరణ్ జాతీయ స్థాయి జట్టుకు ఎంపికయ్యారన్నారు. సాయికిరణ్‌ను ఉపాధ్యాయులు అభినందించారు.

నియామకాన్ని పునఃసమీక్షించాలి

గజ్వేల్, డిసెంబర్ 14: ప్రభుత్వం కార్మిక శాఖ ద్వారా కనీస వేతనాల సలహా మండలిని నియమిస్తూ విడుదల చేసిన జీవో 21ని పునఃసమీక్షించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల ప్రభుత్వం నియమించిన సలహా మండలిలో అన్ని కార్మిక సంఘాలకు సమప్రాధాన్యత కల్పించాలని కోరారు. కార్మికుల పక్షాన పోరాడుతున్న సీఐటీయూకు అవకాశం కల్పించకపోవడం దారుణమన్నారు.

మార్కెట్ కమిటీ పాలక వర్గ సమావేశం

బెజ్జంకి, డిసెంబర్ 14: మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ పాలక వర్గ సమావేశాన్ని శనివారం చైర్మన్ పులి కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ పాలక వర్గం ఆధ్వర్యంలో నిర్వహించే పలు అభివృద్ధి పనులపై చర్చించారు. కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి వెంకటయ్య, వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు సంతోశ్, కుమార్, కృష్ణారావు, మల్లేశం, నర్సయ్య, చంద్రారెడ్డి, అనిల్, సతీశ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కనకయ్య, అధికారులు పాల్గొన్నారు.

దుకాణదారులకు జరిమానా

హుస్నాబాద్ టౌన్, డిసెంబర్ 14: ప్లాస్టిక్ కవర్లు వినియోగం, విక్రయిస్తున్న పలు దుకాణదారులకు మున్సిపల్ అధికారులు శనివారం జరిమానా విధించారు. పట్టణంలోని మహాలక్ష్మి, విజయ, బెంగళూర్, మైసూర్ బేకరీతోపాటు ప్లాస్టిక్ కవర్ల విక్రయదారుల దుకాణాలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా దుకాణదారులకు రూ.పద